సాయంత్రం నాలుగు గంటలు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన సభ ప్రారంభమైంది.

అతిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఒక్కొక్కరూ మాష్టారుకి దుశ్శాలువలతో సన్మానం చేశారు. తరువాత సభా కార్యక్రమం మొదలయింది. మైక్ పట్టిన ప్రతి ఒక్కరూ రాఘవయ్య మాష్టారు తన ఉద్యోగ జీవితంలో ఏమేమి సాధించారో, ఆయన ఎంత గొప్ప వ్యక్తో పొగుడుతున్నారు.

ఇవన్నీ రాఘవయ్యగారిని సంతృప్తి పరచడం లేదు. తాను కేవలం తన ఉద్యోగ విధులే తప్ప అదనంగా ఏమీ చేసింది లేదనే భావన ఆయనలో ఉంది. అదే గ్రామానికి చెందిన యువరాజకీయ నాయకుడు ఆవేశంగా మాష్టారు గొప్పతనం గురించి తనకు తెలిసింది, తెలియనిది కలగలిపి ఉపన్యాసం దంచేస్తున్నాడు.

ఎక్కడ నీవు పరిచయమో తెలియడం లేదు'' అన్నారు.

దానికా యువకుడు "మాష్టారూ! మీరు పదేళ్ల క్రితం మా గూడెంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా పనిచేశారు. అప్పుడు నేను స్కూల్లో పదవతరగతి చదివేవాడిని. నా పేరు రాజశేఖర్'' అని చెప్పడంతో ఒక్కసారి మాష్టార్ గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించారు.

అయినా గుర్తురాలేదు.

ఆ యువకుడే తన గురించి చెబుతూ-

"మాష్టారూ! నేను పదవతరగతి పరీక్ష ఫీజు కట్టడానికి నా కుటుంబ ఆర్థిక పరిస్థితి రీత్యా డబ్బులు లేనప్పుడు నా ఫీజు మీరే కట్టారు. ఆ తరువాత మీరు బదిలీపై ఇక్కడికి వచ్చేశారు. నేను ఆ ఏడాది పదవతరగతి పరీక్షలలో జిల్లా స్థాయి ర్యాంకు సాధించి, స్కాలర్‌షిప్పుల సహాయంతో ఉన్నత చదువులు చదివాను. ప్రస్తుతం నేను ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వరిస్తున్నాను. నా ఈ

# అర్హత

-మొర్రి గోపి




రాఘవయ్య మాష్టారిలో మాత్రం అంతర్మథనం ప్రారంభమైంది. నేను నా విధులు తప్ప అదనంగా ఏమైనా నిర్వర్తించానా? ఆరకంగా అదనంగా నేనేమైనా చేసి ఉంటే ఇటువంటి సన్మానం పొందడానికి అర్హుడునై ఉండేవాడినని తనలో తాను మదనపడుతున్నారు. ఇంతలో ఓ అపరిచిత యువకుడు వచ్చి మాష్టారుకి పుష్పగుచ్ఛం. ఓ జ్ఞాపిక చేతిలో పెట్టి ఆయన పాదాలకి నమస్కారం చేశాడు.

'ఈ యువకుడు ఎవరబ్బా?' అంటూ రాఘవయ్యగారు ఆలోచించడం మొదలుపెట్టారు.

అతని జ్ఞాపకాల కోసం ఆలోచించారు. అయినా ఫలితం కన్పించలేదు. అతనెవరో ఆయనకి గుర్తుకి రాలేదు.

చివరకు ఆ యువకుడ్ని "నాయనా! నీవెవరో నాకు గుర్తురావడం లేదు.

ఉన్నతికి కారణం మీరు. మీరే ఆరోజు నా భవిష్యత్ కోసం పరీక్ష ఫీజు కట్టకపోతే నా విద్యాభ్యాసం అక్కడితోనే ఆగిపోయేది. నేను ఈస్థాయికి చేరుకోలేకపోయేవాడిని. అందుకే మాష్టారూ ఈరోజు పేపర్‌లో మీ పదవీవిరమణ విషయం చూడగానే రెక్కలు కట్టుకుని ఇక్కడ వాలాను. నా జీవితాన్ని ఉన్నతదిశ వైపు నిర్దేశించిన మీ రుణం తీర్చలేనిది అంటూ ఆ యువకుడు కన్నీళ్ళు కార్చాడు. మాష్టారు ఆ యువకుడిని ఆలింగనం చేసుకుని ఆనందభాష్పాలు రాల్చారు. అంతవరకూ తానేమైనా అదనంగా సమాజానికి ఉపయోగపడ్డానా? అనే గిల్టీ ఫీలింగ్ నుంచి ఆయన బయటపడ్డారు. ఆ స్థానంలో ఈ సన్మానానికి నేను అర్హుడినే అనే భావం కలిగింది. అంతర్మథనం స్థానంలో నిశ్చింత ఏర్పడింది''.

★